


తెలంగాణ
# శాసనసభ
తెలుగు దినపత్రిక

## జిల్లా అనుబంధం

|| శనివారం 02 నవంబర్ - 2024 || పేజీలు : 4

# స్ఫూర్తి

## చీమలు...

మట్టి మీద నక్షత్రాల్లా
మౌనవ్యూహముతో ఉరకలేసే నదీ ప్రవాహం
నేలపొరలల్లో ఇసుక రేణువుల్లా కదిలి
శ్రమ భాషకీ సామరస్యానికీ ప్రతిరూపం
శ్రమ జీవన గ్రంథము లో మహా వాక్యం
విశాల లోకం లో చిరు దివ్వె రూపం
మగ్గిన దానిమ్మ పండులాంటి చీమల సమూహం

ఎక్కడి నుంచి వస్తాయో
చక్కెర చుట్టూ చీమలు
సంపదల పై వాటికి లేదు మొహం
దోచుకొవాలనే అనైతికత కాదు
మహత్వాంక్షలు లేని చిరుజీవి

లక్ష్మణ రేఖలతో నిర్బందిస్తారు గానీ
చీమల పారిశుద్ధ్య సేవా తత్వము ఎరుగరు
కీటకాదులను తిని ఆకుపచ్చని
పొలాలకు కొత్త శృతులు తొడిగే చీమల
నెమ్మది సమన్వయం
మానవుడలవరచుకోవాలిజి

శివుని ఆజ్ఞ లేనిదే చీమైన కుట్టదు కదా
బంగారు పుట్టలో వేలి పెడితే కుట్టినట్లు
అకారణముగా హాని చేస్తే
చీమ స్పర్శ తో చికాకు పెట్టును

బలవంత సర్పము పుట్టలాక్రమించినా
పెను సమూహమై
విప్లవ పతాకమవుతుంది

ఒంటరిగా కనిపించనీ చీమ
జంట సౌఖ్యమనీ సందేశమిచ్చు
బేకారు గా తిరిగే నరుల కంటే
త్యాగబుద్ధి పిపీలికం గొప్ప కదా
చీమలకుండే లయ స్ఫూర్తి
మనుషులకుంటే ఎంత బాగుండు

- డా.ఐ.చిదానందం
చర వాణి
8801444335

# హైడ్రా కమిషనర్‌కు అమీన్‌పూర్ బాధితుల ఫిర్యాదు..

**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** హైడ్రా కమిషనర్‌కు అమీన్‌పూర్ బాధితుల ఫిర్యాదు చేశారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ని కలిసిన అమీన్‌పూర్ బాధితులు.. మాధవరెడ్డి, చంద్రశేఖర్, కోటీశ్వరరావు అనే వ్యక్తుల దగ్గర ప్లాట్లు కొని మోసపోయామంటూ ఫిర్యాదు చేశారు.సర్వే నంబరు 6 అనుమతులు చూపించి.. సర్వే నంబరు 12కు చెందిన ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా అమ్మారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తమను మోసం చేసి అమ్మిన వ్యక్తి నుంచి నష్టపరిహారం ఇప్పించాలంటూ హైడ్రా కమిషనర్‌కు వేడుకున్నారు. రద్దయిన అనుమతుల విషయాన్ని బయటకు చెప్పకుండా తమను మోసంచేసి ప్లాట్లు అమ్మేసారంటూ బాధితుల ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తి సర్వే చేయించి బాధితులకు న్యాయం జరిగేలా



చూస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ హామీ ఇచ్చారు. అమీన్‌పూర్ మండలంలోని పెద్ద చెరువు అలుగులు మూసేసి.. ఎగువ వైపు తమ స్థలాల్లోకి చెరువు నీరు వచ్చేలా చేశారంటూ మరి కొంతమంది హైడ్రా కమిషనర్ కి ఫిర్యాదు చేశారు. పెద్దచెరువు నీరు కింద ఉన్న బండికుంట చెరువుకు వెళ్లే లా కాకుండా.. అటువైపు అలుగులు మూసేయడంతో ఎగువవైపు నీరు పారుతుండడంతో తమ ఇళ్ల స్థలాలు కోల్పోయామంటూ ఫిర్యాదులు చేశారు. సర్వే నంబరు 153 లోని హుడా అనుమతి పొందిన లే ఔట్లో ఉన్న పార్కు స్థలాన్ని పక్కనే కొత్తగా వెంచర్ వేస్తున్న వారు కబ్జా చేశారంటూ అమీన్‌పూర్ మండలంలోని వెంకటరమణా కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. సర్వే చేయించి తమ పార్కుతో పాటు.. లే ఔట్‌లోని రహదారులను కాపాడాలంటూ వినతిపత్రం అందించారు. పూర్తి స్థాయిలో సర్వే చేయించి.. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్.

# రూ.7కోట్ల విలువైన మత్తు పదార్థాలు..

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా డ్రగ్స్ పట్టివేత

**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా మత్తు పదార్థాలు పట్టుబడ్డాయి.రూ.7 కోట్ల విలువైన డ్రగ్స్‌ను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అధికారుల వివరాల ప్రకారం... నగరానికి చెందిన ఇద్దరు మహిళా ప్రయాణికులు గురువారం తెల్లవారుజామున బ్యాంకాక్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో దిగారు. అధికారులు వారి బ్యాగులు తనిఖీ చేయగా అందులో హైడ్రోఫోనిక్ వీడ్ కలిపిన మూటను గుర్తించారు.అందులో కెల్లోస్ చాక్లెట్ ప్యాకెట్లలో 13 వ్యాక్యూమ్‌లు కనిపించాయి. వాటిని ప్రత్యేక పరికరంతో పరీక్షించగా డ్రగ్స్ ఉన్నట్లు గుర్తించారు. దాని బరువు దాదాపు 7.096 కేజీలుగా ఉంది. మార్కెట్ విలువ దాదాపు రూ.7 కోట్లు ఉంటుందని డీఆర్ఐ అధికారులు అంచనా వేశారు.మహిళా ప్రయాణికులను అదుపులోకి తీసుకుని విచారించగా డ్రగ్స్ తీసుకొస్తున్నట్లు అంగీకరించారు. దీని వెనకాల ఎవరి హస్తం ఉంది? ఎక్కడి నుంచి డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు? ఇందులో ఎంతమంది పాత్ర ఉంది?అనే కోణంలో అధికారులు విచారణ చేపట్టారు. పట్టుబడిన డ్రగ్స్‌ను సీజ్ చేశారు. శుక్రవారం ఆ ఇద్దరు మహిళలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.





# పకడ్బందిగా సమగ్ర సర్వే చేపట్టాలి.

**తుర్కయంజాల్ , నవంబర్ 1 (శాసన సభ ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన సర్వేను పకడ్బందిగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కె. అమరేందర్ రెడ్డి సిబ్బందికి సూచించారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న కుల గణన సర్వేలో పాల్గోన్న సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. సిబ్బంది సర్వే చేపట్టే టప్పుడు ప్రతి విషయాన్ని ప్రజల నుంచి అడిగి తెలుసుకోవాలని సిబ్బందికి సూ చించారు. సర్వేచేసిన ఇంటిని గుర్తుగా డోర్ కు ఒక ప్రత్యేక స్టీక్కర్ను తప్పని సరిగా వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య వార్డు ఆఫీసర్ గంగాధర్, ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గోన్నారు.



# దీపావళి వేడుకల్లో బొమ్మల కొలువు

## మర్రినిరంజన్ రెడ్డి స్వగృహంలో బొమ్మల కొలువు





**ఆదిభట్ల, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 1 :** ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి స్వగృహంలో శుక్రవారం నాడు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రత్యేకంగా బొమ్మల కొలువులో లక్ష్మీదేవి, పార్వతి, సరస్వతి ప్రధానంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి దీపావళి పండుగను పురస్కరించుకొని మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో, సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. భారతీయ సంప్రదాయం ఉట్టిపడేలా వివిధ పండుగలను బొమ్మల కొలువు రూపంలో ఏర్పాటు చేసి పురాణ ఇతిహాసాలు కథల రూపంలో వాటి విశిష్టతను తమ పిల్లలకు కథల రూపంలో వివరిస్తారని, తమ చుట్టుపక్కల ఉండే మహిళలు యు-వతులు పిల్లలను పిలిచి తమ బొమ్మల కొలువును చూపి వారికి వాయనాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. సాయంత్రం సమయంలో లక్ష్మీదేవి పూజ నిర్వహించి బొమ్మల కొలువు చుట్టూ దొంతులను ఏర్పాటు చేసి నువ్వుల నూనెతో దీపాలను వెలిగించడం జరుగుతుందన్నారు. మూడవరోజు ఐదవ రోజు ము-త్తయిదువులను పిలిచి పసుపు కుంకుమ వాయనంగా ఇవ్వడంతో పాటు దీపావళి వేడుకలు ముగుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచాల మండల మాజీ జెడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి, మర్రి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా చిలుక మధుసూదన్ రెడ్డిని కలిసిన ఎలిమినేడు కాంగ్రెస్ నాయకులు

**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 1 :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలో నీ ఎలిమినేడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డిని కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల యాదగిరి,సీనియర్ నాయకుడు గట్టు జంగయ్య తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అజ్ఞాన చీకట్లను పారి ద్రోలి మన జీవితంలో వ్వెలుగులు నింపాలని దీపావళి అందరికీ శుభం కలగాలని ఆయన మనస్ఫూర్తిగా కోరారు.



# కుంభం రాములు చిత్ర పటానికి నివాళులు

## - నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 1 :** చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంభం శ్రీశేలం గౌడ్ తండ్రి కుంభం రాములు గౌడ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్. రాములు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాములు గౌడ్ మరణం పార్టీకి లోటు అని ఆయన అన్నారు. ఆయన వెంట మాజీ రైతు బంధు మండల అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్ రావు,మాజీ ఎంపీటీసీ కుంభం



స్వేతా,శ్రీశేలం గౌడ్,పులిరాజ్,మహేష్,తదితరులు ఉన్నారు.

# చండూర్ హైస్కూల్ ని రక్షించండి అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు

చండూరు నవంబర్ 1( శాసనసభ న్యూస్): చండూరు కి గతంలో మోడల్ స్కూలు గురుకుల పాఠశాలను కేటాయించారు కానీ అమల్లోకి తీసుకురాలేకపోయారు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మునుగోడు నియోజకవర్గానికి వచ్చింది కానీ చండూరు కి కేటాయించలేదు మారుమూల ప్రాంతానికి తరలించారు. ఇవి ఏ పరిస్థితుల వల్ల రాలేదు కానీ పేదవాడి విద్య కోసం ఉన్న ఏకైక ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం పాఠశాల వద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు పట్టణ అవసరాల కోసం హైస్కూల్లో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకు తొలగించాలని హైస్కూల్లో ఉన్న ప్రైమరీ పాఠశాలను వేరే దగ్గర ఏర్పాటు చేయాలని హై స్కూల్ శిథిలావస్థకు చేరుకున్న తరగతి గదులను పునర్ నిర్మించి పాఠశాలకు



మౌలిక వసతులు కల్పించాలని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో రాసి ఉన్నాయి. అలాగే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హై స్కూల్ పాఠశాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలన్నారు ఇట్టి ఫ్లెక్సీ చండూర్ హై స్కూల్ పరిరక్షణ సమితి ఏర్పాటు చేశారు.

# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ చండూరు పట్టణ అధ్యక్షుడిగా నల్ల సత్యనారాయణ గౌడ్ నియామకం

**చండూరు నవంబరు 1 (శాసనసభ న్యూస్ ) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ బుధవారం చండూరు పట్టణానికి చెందిన నల్ల సత్యనారాయణ గౌడ్ కి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ చండూరు పట్టణ అధ్యక్షుడి గా నియామక పత్రాన్ని హైదరాబాద్ గాంధీభవన్ లో అందించడం జరిగింది. ఈ సందర్భంగా నల్ల సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ చండూరు పట్టణ అధ్యక్షుడి గా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ కి, సహకరించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి గండూరి నరసింహ, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు రావిరాల రాజేంద్రప్రసాద్ , తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సభ్యులకు,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు





హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. స్థానిక మండల కేంద్రంలో హరిత విప్లవం,పేదరిక నిర్మూలలకై కృషి చేసిన మహనీయురాలు భారతదేశపు తొలి మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకల్లో గురువారం పాల్గొన్నారు. ఇలాగే మునుముందు పార్టీ కార్యక్రమాలు కొనసాగిస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# ఝార్ఖండ్‌లో కాంగ్రెస్‌దే గెలుపు ఎన్నికలు పూర్తయ్యే వరకు ఇక్కడే ఉంటా

## ఝార్ఖండ్ ఎన్నికల ఇన్‌చార్జ్ భట్టి విక్రమార్క

**హైదరాబాద్ /శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 1 :** ఝార్ఖండ్ శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఆ రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జి, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ఝార్ఖండ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇన్‌చార్జ్‌లు నియోజకవర్గాలను వదిలి వెళ్లొద్దని చెప్పారు. రాంచీలో శుక్రవారం కాంగ్రెస్ ఝార్ఖండ్ సీనియర్ నేతలు, పీసీసీ నాయకులు, అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో భట్టి మాట్లాడారు. ఝార్ఖండ్ ఎన్నికల్లో సీనియర్ పరిశీలకుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే రామ్‌గఢ్, బొకోరో అసెంబ్లీ నియోజకవర్గాల బాధ్యతలు తీసుకున్నానని చెప్పారు. కాంగ్రెస్ శ్రేణులు సమరోత్సాహంతో ఉన్నాయని.. రామ్‌గఢ్, బొకోరో స్థానాల్లో పక్కాగా గెలిచి తీరతామని అన్నారు. ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేయాలని, సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు తాను ఝార్ఖండ్‌లోనే ఉంటానని, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పెద్దలు ఎక్కడికి



రమ్మంటే అక్కడికి వస్తానని తెలిపారు. కాగా, ఝార్ఖండ్‌లో కాంగ్రెస్ మ్యానిఫెస్టోపై శుక్రవారం సాయంత్రం రాంచీలో నేతలు కసరత్తు చేశారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జ్ భట్టి విక్రమార్క, ఝార్ఖండ్ పీసీసీ అధ్యక్షుడు కేశవ్ మహతో, పార్టీ సీనియర్ నేతలు మ్యానిఫెస్టోలో చేర్చాల్సిన అంశాలను పరిశీలించారు.

# ఎన్ఎస్ఎస్ లో విజ్ఞానాన్ని పొంది భవిష్యత్తును చక్క దిద్దుకోవాలి

## ఇబ్రహీంపట్నం బచ్పన్ స్కూల్ డైరెక్టర్స్ బాబ్జీ,వినోద్

## ఆర్ఎంఎస్ఎస్సీలో ప్రశంస పత్రం అందుకున్న వి.శివశరణ్ గౌడ్

**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్,( నవంబర్ 01 ) :** ఎన్ఎస్ఎస్ లో విజ్ఞానాన్ని పొంది విద్యార్థులు తమ భవిష్యత్తును చక్క దిద్దుకోవాలని బచ్పన్ స్కూల్ డైరెక్టర్లు బాబ్జీ,వినోద్ లు అన్నారు. ఇబ్రహీంపట్నం బచ్పన్ స్కూల్ కు చెందిన 5 వ తరగతి విద్యార్థి వరాకాల శివశరణ్ గౌడ్ బుధవారం నేషనల్ స్పేస్ సొసైటీ రోడ్ మ్యాప్ టూ స్పేస్ సెట్టెల్మెంట్ కాంటెస్టులో ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బచ్పన్ స్కూల్ డైరెక్టర్లు బాబ్జీ,వినోద్, స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోత్స్నలు విద్యార్థి శివశరణ్ గౌడ్ ను అభినందించారూ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యార్థులు ఎన్ఎస్ఎస్ లో విజ్ఞానాన్ని పొంది భవిష్యత్తును చక్క దిద్దుకోవాలని సూచించారు.విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను చదువుతో పాటు క్రీడల్లో, అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ఎన్ఎస్ఎస్ విభాగంలో రోడ్ మ్యాప్ టూ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్టులో తమ స్కూల్ విద్యార్థి ప్రశంస పత్రాన్ని అందుకోవడం ఎంతో సంతోషంగా ఉ



ందన్నారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులను చదువులోనూ, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల్లోను అన్ని రంగాల్లోనూ ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం ప్రశంస పత్రాన్ని అందుకున్న విద్యార్థి శివశరణ్ గౌడ్ ను అభినంధించారు. ఈ కార్యక్రమంలో బచ్పన్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోష్న, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసానికి దోహదం

## గెలుపొందిన యువకులకు బహుమతుల ప్రధానం

### బట్టు శ్రీనివాస్ ను అభినందించిన ఇబ్రహీంపట్నం ఏసిపి





**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 01) :** క్రీడలు మానసిక,ఉల్లాసానికి శారీరక ఉల్లాసానికి దోహదపడతాయని,క్రీడా స్ఫూర్తితో పోటీలో క్రీడాకారులు పాల్గొనాలని ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు, యాచారం సీఐ శంకర్ కుమార్ అన్నారు. శుక్రవారం ఈ కార్యక్రమంలో భాగంగా ఏసిపి మాట్లాడుతూ..యువకులకు చదువుతో పాటు క్రీడలపై నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. మద్యం, డ్రగ్స్ కు చెడు అలవాట్లకు వెళ్లకుండా దూరంగా ఉండాలని సూచించారు. తమ భవిష్యత్తుని ఉత్తమ మార్గంలో,ప్రయాణించాలని ఆయన అభిప్రాయ పడ్డారు. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ మండల పరిధిలో మాల్ గ్రామంలో క్రీడా పోటీలను నిర్వహించడం ద్వారా ఆయన వారిని అభినందించారు.ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం లో యువకులు చెడుదారున్న వెళ్లకుండా ఉంటారని ఆయన ఆశించారు.గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి 10 వేలు, రెండవ బహుమతి 5 వేలు ట్రై సిరీస్ బహుమతి 2 వేలు ఏసీపీ, సీఐ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి మొత్తం ఖర్చు 80 వేలు నిర్వాణ ఖర్చు పెట్టినట్లు బట్టు శ్రీనివాస్ విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాచారం ఎస్సై మధు, సత్యనారాయణ, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, దేరంగుల ఈశ్వర్, టోర్నమెంట్ ఆర్గనైజర్ కృష్ణ, చిన్నోల్ల శ్రీకాంత్,రాజు,వంశీ,గణేష్‌రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు.



**హైదరాబాద్ / శాసనసభ ప్రతినిధి :** విద్యార్థుల బాధలు తెలిసిన రేవంత్ రెడ్డి సీఎంగా వున్నారని, విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని మంత్రి సీతక్క అన్నారు.ఇవాళ సచివాలయం లో పంచాయతీరాజ్ గిరిజన అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ.. అందుకే ఎన్నడు లేని విధంగా హాస్టల్, గురుకుల విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ 40% పెంచడం జరిగిందని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విద్యార్థులకు 40 శాతం చార్జీలను పెంచిన సీఎంకి ధన్యవాదాలు తెలిపారు. డైట్ చార్జీలు ఏడేండ్లుగా, కాస్మెటిక్ చార్జీలు గత 16 సంవత్సరాలుగా పెరగలేదని ఆమె అన్నారు. ఏడు సంవత్సరాల క్రితం డైట్ చార్జీలు కొంచెం పెంచి.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుందని, ఏడేళ్లుగా ధరలు విపరీతంగా పెరిగిన అనుగుణంగా డైట్, కాస్మెటిక్ ఛార్జీలు పెంచలేదని ఆమె మండిపడ్డారు. దీంతో పిల్లలు అర్ధాకలితో ఇబ్బందులు పడ్డారని, విద్యా శాఖకు బీఆర్ఎస్ చేసింది శూన్యమని ఆమె మండిపడ్డారు. బీర్ఎస్ హయాంలో విద్య వ్యవస్థ నాశనమైందని ఆమె అన్నారు.పదేళ్ళు అధికారంలో ఉండి టాయిలెట్స్ కట్టలేదు.. తాగు నీరు, మౌలిక వసతులు కల్పించలేదని మంత్రి సీతక్క విమర్శించారు. ఈ సమస్యలను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి పాఠశాలల్లో మౌలిక సదుపాయల కల్పన కోసం ప్రత్యేక దృష్టి పెట్టారని, డైట్, కాస్మెటిక్ చార్జీలు పెంచడంతో 7.65 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి జరగనుందన్నారు. పిల్లలకు కడుపునిండా భోజనం పెట్టాలని పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్, కాస్మెటిక్ చార్జీలను పెంచిన సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. ఇక హాస్టల్ విద్యార్థులు అర్ధాకలితో అవస్థలు పడాల్సిన అవసరం లేదని, పెంచిన చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లది హాస్టల్ సిబ్బందిది అని ఆమె అన్నారు. హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మెటిక్ చార్జీలు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లిస్తామని ఆమె తెలిపారు. పెంచిన చార్జీలు అందుకుబోతున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే విద్యార్థులకు అసలైన దీపావళి అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు.

# ఎన్ని అక్రమ కేసుల పెట్టినా భయపడేది లేదు..



**హైదరాబాద్ / శాసనసభ ప్రతినిధి :** ఎన్ని అక్రమ కేసుల పెట్టినా భయ పడేది లేదని, సోయల్ మీడియాలో పోస్టులు పెడితే మా కేసులు పెడుతున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఇవాళ మహబూబ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. కేసు నమోదు అయిన వరద భాస్కర్ కుటుంబాన్ని మేము పలకరించడానికి వెళితే భాస్కర్ తల్లి కన్నీరు పెట్టిందన్నారు. నన్ను చిత్రహింసలకు గురి చేశారని వరద భాస్కర్ మాతో ఆవేదన వ్యక్తం చేశారని, వికలాంగుల ఇళ్లు కూల్చి వారిని రోడ్డుపై పడేసారన్నారు. ఇప్పటికి ఇంకా చాలా ఇండ్లను కూ లుస్తామని భయపెడుతున్నారని, ప్రస్తుతం మహబూబ్ నగర్ లో సరైన వైద్యం అందడంలేదన్నారు శ్రీనివాస్ గౌడ్. పేదవాడికి వైద్యం అందలేదని మంచి హాస్పటల్ నిర్మాణం అప్పట్లోనే చేపట్టాలని ఆదేశాలు ఇచ్చానని, మహాయంలో ప్రారంభమైన హాస్పటల్ ను పూర్తి చేయడం ఇప్పటికి ఎమ్మెల్యేకు సాధ్యం కావడం లేదన్నారు. ఇంజనీరింగ్ కాలేజీలు కూడా మా హాయంలోనే ఇక్కడికి తీసుకు వచ్చామని, అసత్య ప్రచారాలలో మేము కాంగ్రెస్ వాళ్ళను ఓడించలేమన్నారు శ్రీనివాస్ గౌడ్.అంతేకాకుండా..' న్యాయం చేయమని అడిగితే అక్రమ కేసులు బనాయిస్తున్నారు.. ప్రశ్నించాలని చూస్తే మా నోరు మూయిస్తున్నారు.. ప్రభుత్వం అంటే పేద ప్రజల పక్షాల నిలబడాలి.. ఇక్కడ చెరువుల పేరు నారాల పేరు చెప్పి ఇండ్లను కూల్చి వేస్తున్నారు.. కూలగొట్టిన ఇంటి స్థానంలో పేదలకు తిరిగి కొత్త ఇల్లు కట్టివ్వాలి... జర్నలిస్టులకు కూడా మేము ఇల్లు ఇచ్చాము... గత బీఆర్ఎస్ పాలలో మహబూబ్నగర్ ను చూసి ప్రతి ఒక్కరు ఆశ్చర్యపోయారు.. పోలీస్ స్టేషన్ ముందు కూర్చున్నప్పుడే మాపై కేసు చేసి మమ్మల్ని లోపల్లో ఉంచకుండా ఎందుకు పంపారు. నేను ఇంటికి తిరిగి వెళ్ళిన గంటలోనే మీపై కేసు నమోదు చేస్తున్నామని పోలీసులు చెప్పడం విడ్డూరం.. మరి ఎవరు చెప్పారని నాపై కేసులో పంపడానికి ప్రయత్నిస్తున్నారా చెప్పాలి... మీరు ప్రశ్నించొద్దని చెబితే ఇక మీరు జిల్లాలో ఏం చేసినా మేము నోరు తెరువం... కేసులో పెడితే భయపడే రకం కాదు నేను... మేము కేసుల వల్ల మమ్మల్ని మేలుకొలుపుతున్నారు%॰%.. మీరు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి.చంద్రబాబు వైఎస్సార్ తెలంగాణ గురించి తప్పుగా మాట్లాడితే వారికి ఎదురు తిరిగిన వ్యక్తిని నేను.. అప్పుడు వాళ్లు నా మీద కేసులు పెడితేనే భయపడలేదు ఇప్పుడు మీరు చేస్తే భయపడతానా..' అని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

## కిష్టాపురం గ్రామంలో సి.ఎమ్. రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ-భీమనపల్లి సైదులు





**చండూర్ నవంబర్ 1 (శాసనసభ న్యూస్):** శుక్రవారం రోజున మునుగోడు మండలంలోని కిష్టాపురం గ్రామంలో మన ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీ.ఎమ్. రిలీఫ్ ఫండ్ చెక్కులు కిష్టాపురం గ్రామానికి చెందిన బూజునూరి యాదగిరి రెడ్డి కి రూ,,44000/- మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు అందజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల పరమేష్, భీమనపల్లి ఎల్లయ్య, వేముల యాదగిరి, మునుకుంట్ల అంజయ్య, మాలుగు శ్రీను, సురిగి రాఘవులు, జాజుల లింగస్వామి, పంతంగి పరమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకో మోడల్ మార్కెట్: తుమ్మల



**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** రాష్ట్రంలోని ప్రతీ జిల్లాలో ఓ మోడల్ మార్కెట్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. కో-ఆపరేటివ్, మార్కెటింగ్ శాఖ అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించిన మంత్రి పలు అంశాలపై చర్చించారు. మార్కెట్ల ఆధీనంలోని గోదాములు, ఖాళీ స్థలాలు వాణిజ్య అవసరాలకు ఉపయోగపడేలా చేసి ఆదాయాన్ని పెంచాలని సూచించారు. ప్రాథమిక సహకార సంఘాల అభివృద్ధి, నూతన శాఖల ఏర్పాటు అంశాలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.మార్కెట్లు, జిన్నింగ్ మిల్లులకు వచ్చిన పత్తిని వెంటనే కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో పంట కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని తుమ్మల కోరారు. ఆయిల్‌పామ్ టన్ను ధర రూ.19,144 చేయడంతో రైతుల తరఫున ఆయిల్‌ఫెడ్ ఎండీ యాస్మిన్ బాష, జీఎం సుధాకర్‌రెడ్డి మంత్రి తుమ్మలకు ధన్యవాదాలు తెలియజేశారు. కాగా, రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో శుక్రవారం భేటీ అయిన తుమ్మల.. సీతారామ ప్రాజెక్టులోని సత్తుపల్లి ట్రంకు పనులు త్వరగా చేపట్టాలని కోరారు.

# క్రీడలు మానసిక ఉల్లాసం

## గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం

**మొదటి బహుమతికి 10 వేలు**

**ద్వితీయ బహుమతికి 5 వేలు**

**కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తోటి రెడ్డి ప్రశాంత్ రెడ్డి**



**యాచారం శాసనసభ న్యూస్( నవంబర్ 01) :** క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి చాలా మంచిదని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తోటిరెడ్డి ప్రశాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దీపావళి సందర్భంగా మండల పరిధిలో గునుగల్ గ్రామంలో క్రీడలను నిర్వహించారు. ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్ లో గెలుపొందిన క్రీడాకారులకు ప్రథమ బహుమతి కొంచారి శివ 10 వేలు , ద్వితీయ బహుమతి ఇక్కే వెంకటేష్ 5 వేలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి అందజేశారు. బెస్ట్ బ్యాట్స్ మ్యాన్ మహేష్, బెస్ట్ బౌలర్ మల్ల గళ్ళ జగదీష్, సిరీస్ పంతంగి అనిల్ కి టోపీలు అందజేశారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని అన్నారు. క్రీడలో పాల్గొనడమే గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో యాచారం సహకార సంఘం బ్యాంకు చైర్మన్ రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బా సాని బుచ్చిరెడ్డి, ఆశ మల్ల శ్రీనివాస్, గిరమోని రవీందర్, సింగం రావు భీమ్, బుర్కి అశోక్, పూజారి రాకేష్, పంతంగి సురేష్, గొట్టం మహేష్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తితీత కూలీల కొరత - ఆందోళనలో రైతులు

**- చింతపల్లి మండలంలో వేధిస్తున్న కూలీల కొరత.**

**- కూలీలను ఇతర గ్రామాలకు చేరవేయకుండా నిరోధించాలని స్టేషన్లో ఫిర్యాదు**




**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 1 :** చింతపల్లి మండలంలో పత్తిసాగు చేసిన రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాతావరణం అనుకూలించక పత్తిపంట ది గుబడి గణనీయంగా తగ్గింది. రైతన్నలు పెట్టిన పెట్టుబడులు కూడా రాలేని పరిస్థితి నెలకొంది. ఈ ఏడాది నష్టాలు తప్పేలా లేవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు అన్నదాతలకు వర్షాల దెబ్బ. ఇంకొక వైపు ప్రస్తుతం కూలీల కొరత. ఫలితంగా అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు, కష్టాలు నష్టాలు ఎదుర్కొంటున్నారు. చితపల్లి మండలంలో ఈ ఏడాది వానాకాలం పంటగా పత్తిని పెద్ద ఎత్తున అన్నదాతలు సాగు చేశారని, తుఫాన్ ప్రభావంతో ఇటీవల కురిసిన వర్షాల వల్ల చాలా వరకు పత్తి పంట దెబ్బతిన్నది. వర్షాలు కురిసే సమయానికి సుమారు యాభై శాతానికి పైగా పత్తి చేతికి వచ్చి ఉంది. కొంతమంది రైతులు ఒకసారి పత్తి తీయగా మరి కొంతమంది రైతులు ఒకసారి కూడా తీయని పరిస్థితి నెలకొంది. తడిసిపోయిన పత్తిని తీయటానికి కూలీల కొరత తీవ్రంగా ఉందని చింతపల్లి మండల కేంద్రానికి చెందిన యువరైతు గంట జగదీష్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని కూలీలను ఇతర గ్రామాలకు తరలిస్తున్న ఆటోలను కూలీలను నివారించి రైతులకు సహకరించాలని శుక్రవారం నాడు ధర్నా నిర్వహించి చింతపల్లి పోలీస్ స్టేషన్లో పత్తి రైతులు వినతిపత్రం అందించారు. పత్తి తీయటానికి కూలీలు కేజీకి 15 రూపాయల వరకు అడుగుతున్నారని, పత్తి తడవక ముందు కేజీకి 10 నుంచి 13 రూపాయల వరకు తీశారు. కానీ పత్తి తడవడంతోకూలీల సమస్య కూడా తీవ్రంగా ఉంది. మండలానికి చెందిన కూలీలు ఇతర గ్రామాలకు ఆటోలో తరలి వెళ్తున్నారని వ్యక్తం చేశారు. చింతపల్లిలో విరివిగా పంటపై పత్తి చాలా చోట్ల ఉందని,పత్తి తీత పనులకు రాకుండా పక్క గ్రామాలకు తరలి వెళ్తున్నారని ఇది ఇలా కొనసాగితే చాలా నష్టపోవాల్సి వస్తుందని రైతులు అన్నారు. సన్న, చిన్న కారు అన్నదాతలను కూలీలు కేజీకి 10 నుండి 15 రూపాయలు అడుగుతున్నారు. పత్తిని తీసినప్పటికీ అది కొనుగోలు చేస్తారో లేదోనని ఒకవేళ కొనుగోలు చేసినా వచ్చిన డబ్బులు కూడా కూలీలకు సరిపోతాయో లేదోనని అన్నదాతల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినా పత్తిని పొలంలో ఉంచలేము కదా నష్టం భరించి అయినా పత్తిని తీయించడానికి ఏమి చేయాలో తోచక అన్నదాతలు అవస్థలు పడుతున్నారని అన్నారు. చివరకు అనేకమంది రైతులు కేజీకి 18 రూపాయల కూడా చెల్లించేందుకు ముందుకు వస్తున్నా కూలీల కొరత మాత్రం రైతులను వేధిస్తుంది. గ్రామంలో పత్తి పొలాలల్లోనే మూలుగుతుంది. తేమమ ఎక్కువగా ఉందని పత్తి కొనుగోలు కేంద్రాలు కొనడం లేదు. ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేయడానికి అసలే ముందుకు రావడం లేదని ఒకవేళ ముందుకు వచ్చినా సాధారణ పత్తి కంటే సగం ధరకే అడుగుతున్నారని అన్నదాతలు వాపోతున్నారు. పత్తిని తీయించి ఎంతోకొంతకు అమ్మినా కనీసం కూలీలకు కూడా సరిపోయే పరిస్థితి కనిపించడం లేదని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాము ప్రతి సంవత్సరం ఏదో ఒక రకంగా నష్టపోతునే ఉన్నామని, పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం, కూలీల కొరత తీవ్రంగా ఉండి నష్టపోతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగరాజు, నేతళ్ల సైదేశ్వర్, రమేష్, బీనముని అబ్బయ్య, యాదయ్య, రవి,బాలకిషన్, శంకర్,మల్లయ్య, శేఖర్, నేతళ్ల ఆంజనేయులు, సోమయ్య, హనుమయ్య, శ్రీకాంత్, రవికాంత్, సైదులు, రాములు తదితరులు పాల్గొన్నారు.

